www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 12 జూన్ 2024 | 8 పేజీలు



వైఎస్ఆర్



అన్నమయ్య

మంత్రి యోగం ఎవరికో?



పోటాపోటీ ప్రయత్నాల్లో ఎమ్మెల్యేలు

మూడ్రోజులుగా విజయవాడలో తిష్ట

బిసి కోటాలో పుట్టా సుధాకర్‌యాదవ్

ఒసి కేటగిరీలో మాధవి, 'ఆది', 'నల్లారి'

కేబినెట్ బెర్త్ ఖరారుపై ఉత్కంఠ నెలకొంది. టిడిపి అధ్యక్షులు చంద్రబాబు అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం టిడిపి, బిజెపి, జనసేన కూటమి సర్కారు కొలువు దీరనుంది.మూడు దశాబ్దాలుగా ఉమ్మడి కడప జిల్లాలో టిడిపి కనివినీ ఎరగని మెజార్టీ స్థానాలు దక్కించుకున్న నేపథ్యంలో సర్కారులో స్థానానికి కూటమి తరుపున గెలిచిన ఎమ్మెల్యేలు తహతహలాడుతున్నారు. సీనియర్లు మొదలుకుని యువ ఎమ్మెల్యేలు సైతం ఉండడం గమనార్హం. పలువురు ఆశావహులు మూడ్రోజుల కిందటే రాజధాని కేంద్రమైన విజయవాడకు చేరుకుని ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో వీరిలో ఎవరిని కేబినెట్ బెర్త్ దక్కనుందోననే ఆసక్తి సర్వత్రా నెలకొంది.

2లో

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఇద్దరు బలి

- ఫ్రిడ్జ్ డోర్ తీస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై మహిళ మృతి
- ఆమెను కాపాడబోయి మరొకరు మృత్యువాత

5లో

చదువుల తల్లి
ఆలూరి ప్రణీత

- ఎపి ఈఎపి సెట్ ఫలితాలలో 5వ ర్యాంకు సొంతం
- అరుదైన ఘనత సాధించిన మదనపల్లె విద్యార్థిని
- మెడిసిన్‌లో కార్డియాక్ చేస్తానంటున్న ప్రణీత



ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లెకు చెందిన డాక్టర్ శ్రీకర్, కళ్యాణి దంపతుల కుమార్తె ఆలూరి ప్రణీత చదువుల తల్లిగా పిలవబడుతోంది. ఇంటర్‌లో బైసిపి చదివిన ప్రణీత వెయ్యి మార్కులకు గాను 982 మార్కులతో మంచి ఉత్తీర్ణత సాధించింది. అనంతరం నీట్ పరీక్ష రాసి 720 మార్కుల గాను 710 మార్కులు సాధించి ఆల్ ఇండియా టాప్ ర్యాంకులో నిలిచింది. ఇటీవల వెలువడిన తెలంగాణ ఎప్ సెట్ ఫలితాలలో 146.4 శాతం పర్సంటైల్‌తో మొదటి ర్యాంకు సాధించి ఆహా.. అనిపించింది. ప్రస్తుతం మంగళవారం ఆంధ్రప్రదేశ్‌లో వెలువడిన ఈఎపి సెట్ ఫలితాలలో 144 శాతం పర్సంటైల్‌తో అగ్రికల్చరల్ బిఎస్‌సిలో 5వ ర్యాంకు సాధించి అబ్బుర పరిచింది. ఈ సందర్భంగా ప్రణీత మాట్లాడుతూ తాను మొదటి నుంచి చదువుపై ఏకాగ్రత, ఇష్టపడి చదవడంతో

2లో

చదువుల తల్లి ..

(మొదటిపేజీ తరువాయి) ఈ ర్యాంక్‌లు సాధించ గలిగానని తెలిపారు. తల్లి కళ్యాణి మాట్లాడుతూ ప్రణీత చదువుపై ఎక్కువ శ్రద్ధ పెట్టి ఇష్టంగా చదవడంతోనే ఈ ఫీట్ సాధించిందని గర్వంగా చెప్పుకొచ్చారు. తాను మెడిసన్‌లో కార్డియాక్ కోర్సులో చేరుతున్నట్లు ప్రణీత స్పష్టం చేశారు. మదనపల్లెకు చెందిన విద్యార్థిని నీట్, ఈఎపి సెట్ ఫలితాలలో ఇంతటి ఘన విజయం సాధించటంతో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, బంధువులు చదువుల తల్లి ప్రణీతను అభినందించారు.

రెండు తహశీల్దార్ కార్యాలయాలను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - కడప

కడప నియోజకవర్గానికి రెండు తహశీల్దార్ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ. సత్తార్ డిమాండ్ చేశారు. మంగళవారం డిఆర్ఒ గంగాధర్ గౌడ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నియోజకవర్గంలో పెరిగిన జనాభా అవసరాలను పరిగణలోకి తీసుకొని 2005వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి రెండు తహశీల్దార్ కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి గాను ఇద్దరు తహసీల్దారులను నియమించారని చెప్పారు. ఆయన మరణం తరువాత రెండవ తహశీల్దారు కార్యాలయం ఏర్పాటు చేయటం జరగలేదు అన్నారు. రెండవ తహశీల్దార్ ఆర్‌డిఒ కార్యాలయంలో పనిచేయడం జరుగుతూ ఉంది అని తెలిపారు. ప్రస్తుత కడప తహశీల్దార్ శివప్రసాద్‌ను అవినీతి నిరోధక శాఖ వారు అరెస్టు చేయటంతో కడప ఆర్‌డిఒ కార్యాలయంలో ఉన్న రెండవ తహశీల్దార్ అన్ని పనులు చూడవలసి వస్తుంది అన్నారు. తలకు మించిన భారం కావడంతో రెండు తహశీల్దార్ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, లోక్‌సత్తా పార్టీ నాయకులు దేవర కృష్ణ, మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అక్రమ్, జిల్లా ఉపాధ్యక్షులు-నాసిర్ హుస్సేన్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు-మల్లెం విజయభాస్కర్, సీనియర్ నాయకులు సిరాజ్, బబ్రు (జాకీర్), రఫీ సాంబ పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్ అభివృద్ధికి కృషి

గోల్డెన్ ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వై.ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి - కడప

ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డింగ్ క్రీడను అభివృద్ధి చేస్తానని గోల్డెన్ ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్ కుమార్ అన్నారు. వైఎస్ఆర్ జిల్లా కడపలోని బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యాలయాన్ని మంగళవారం వై.ప్రవీణ్ కుమార్ సందర్శించారు. జాతీయ అధ్యక్షులు అయిన తర్వాత మొదటిసారి సుబ్బిరెడ్డి కళాశాల దగ్గర ఉన్న కడపలోని బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసోసియేషన్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో జరగబోవు పాలకొల్లు,కావలిలో రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సంవత్సరం ఒక క్రీడా పోటీల క్యాలెండర్‌ని త్వరలో తయారు చేయాలని రాష్ట్ర అసోసియేషన్‌కి సూచించారు. వచ్చే నెల నుండి ప్రతి జిల్లాను సందర్శించి ఆ జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేన్‌ల అభివృద్ధికి తోడ్పడుతానని చెప్పారు. ఇంకా ఏ జిల్లా వారైనా సరే బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించాలనుకున్న తనను సంప్రదిస్తే తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ ఇ.వై. కుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్.యునుస్‌బాష, కార్యవర్గ సభ్యులు ఉదయ్, రాజా పాండే, సీనియర్ బాడీబిల్డర్లు పాల్గొన్నారు.



ప్రవీణ్ కుమార్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

మంత్రి యోగం ఎవరికో?

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వైఎస్ఆర్ జిల్లా ఎన్నికల చరిత్రలో టిడిపి ఘనమైన రికార్డును సొంతం చేసుకుంది. ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లాలో కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, రాయచోటి, బద్వేల్, రాజంపేట రైల్వేకోడూరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. టిడిపి కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, రాయచోటి, జనసేన రైల్వేకోడూరు, జమ్మలమడుగు నుంచి బిజెపి గెలుపొందిన సంగతి తెలిసిందే. కూటమి అభ్యర్థులు ఏడు స్థానాల్లో ఐదు టిడిపి, రెండు స్థానాల్లో బిజెపి, జనసేన గెలిచిన నేపథ్యంలో కేబినెట్ బెర్త్‌లో స్థానానికి తీవ్రమైన పోటీ నెలకొంది. ఆయా నియోజకవర్గాల ప్రాధాన్యత, సీనియారిటీ, యువ ఎమ్మెల్యేల మధ్య పోటీ నెలకొంది. టిడిపి తరుపున కడపలో గెలిచిన అభ్యర్థి ఆర్.మాధవి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకరయాదవ్, బిజెపి తరుపున జమ్మలమడుగు ఎమ్మెల్యేగా గెలిచిన సి.ఆదినారాయణరెడ్డి పేర్లు ప్రచారంలో ఉన్నాయి. వీరిలో ఎవరికి బెర్త్ దక్కుతుందనే ఉత్కంఠ నెలకొంది. వీరితోపాటు ప్రొద్దుటూరు సీనియర్ ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి పోటీ పడుతున్నారు. టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ముద్ర కేబినెట్‌లో ఉండనున్నట్లు వార్తల వస్తున్న నేపథ్యంలో కొత్తగా శాసన సభలో అడుగు పెడుతున్న యువ ఎమ్మెల్యేలు, ఆర్.మాధవి, పుత్తా చైతన్యరెడ్డి, అరవ శ్రీధర్ ఆశలు పెంచుకున్న నేపథ్యం కనిపిస్తోంది. యథాశక్తి మేరకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డి సతీమణి మాధవి వర్సెస్ బిజెపి ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి మధ్య పోటీ నెలకొంది. కూటమిలో పార్టీలు వేరైనప్పటికీ ఒకే సామాజిక వర్గం నేపథ్యంలో నేతల మధ్య ఆధిపత్య పోరు నెలకొని ఉంది. కేబినెట్‌లో బిసిలకు ఎనిమిది నుంచి తొమ్మిది బెర్తులు దక్కే అవకాశాలు ఉన్నాయనే వార్తల నేపథ్యంలో సీనియర్ నాయకులు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి పీలేరు, మదనపల్లెలో కూడా తెలుగుదేశం అభ్యర్థులు విజయం సాధించారు. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి పేరు కూడా మంత్రి పదవి రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. అమాత్యయోగం ఎవరికి దక్కుతుందోననే అంశం సర్వత్రా ఉత్కంఠను కలిగిస్తోంది.

ట్రాన్స్‌జెండర్లు హక్కులను కాపాడుకోవాలి

- జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్

ప్రజాశక్తి - కడప

రాజ్యాంగం కల్పించిన హక్కులను ట్రాంజెండర్లు కాపాడుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. మంగళవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులోని న్యాయ సేవ సదన్ భవన్‌లో 'ట్రాంజెండర్ల హక్కులు' అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ లింగమార్పిడి వ్యక్తులంటే విభిన్న రూపాన్ని, వ్యక్తిగత లక్షణాలు, ప్రవర్తనను కలిగి ఉంటారు ఉన్నారు. ఇతర లింగాల నుంచి భిన్నంగా ఉండటం వల్ల, లింగమార్పిడి వ్యక్తులు సామాజిక అణచివేతకు గురవుతారు అని తెలిపారు. విద్య లేకపోవడం, నిరుద్యోగం, ఇల్లు లేకపోవడం, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల కొరత, నిరాశ, మద్యం , వారి జీవితాంతం వివక్ష వంటి వాటితో నిత్యం బాధపడుతూనే ఉంటారన్నారు. వారి హక్కులను పరిరక్షించడానికి, వారి సమస్యలను పరిష్కరించడానికి, భారత రాజ్యాంగం వారికి వారి స్వంత హక్కులను అందించింది అన్నారు. సుప్రీంకోర్టు వారికి 'థర్డ్ జెండర్'గా గుర్తించబడే హక్కును ఇచ్చింది అన్నారు. వారికి కొన్ని సంక్షేమ చర్యలను అందించింది అని తెలిపారు. భారతదేశంలో, లింగమార్పిడి వ్యక్తుల (హక్కుల రక్షణ) చట్టం, 2019 లింగమార్పిడి వ్యక్తుల హక్కులను పరిరక్షిస్తుందన్నారు. వారసత్వపు హక్కు, సెక్షన్ 6, 7, 18, 354, ఉచిత న్యాయ సాయం, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, వన్ స్టాప్ సెంటర్ విధులు, పారా లీగల్ వాలంటీర్లు విధులు, లీగల్ ఎయిడ్ క్లినిక్ విధులు, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్ ట్రాంజెండర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ డిపార్ట్మెంట్ ఆర్. వి. కృష్ణ కిషోర్, అడిషనల్ డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ కడప ఎస్. రవిబాబు, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కడప ఆర్. సుభాష్ యాదవ్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డిసిఆర్‌బి కడప సయ్యద్ హాసన్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్, దిశా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నస్రిన్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహర్, ట్రాంజెండర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సారిక, ఎన్‌జిఒలు, ట్రాన్స్‌జండర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి బాబా ఫక్రుద్దీన్

రమేష్‌కుమార్ ఆరోపణ అవాస్తవం

ప్రజాశక్తి- కడప అర్బన్

అవినీతి అనకొండ రమేష్‌కుమార్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవాలని ఎపి ఎన్‌జిఒస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు లెక్కల కొండారెడ్డి అన్నారు. మంగళవారం సొసైటీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌జిఒ సహకార గృహ నిర్మాణ సంస్థలో రూ.100 కోట్లు అవినీతి జరిగినట్లు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవికుమార్ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన సంఘ సభ్యులకు సొసైటీలోని బైలాలో ఉన్న నిబంధనల ప్రకారం ప్లాట్లు కేటాయించినట్లు తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా బిల్డింగ్ సొసైటీ సభ్యులు కాని వారు సంఘం కార్యకలాపాల పట్ల అవగాహన లేకుండా ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. రమేష్ కుమార్ సొసైటీ బైలాలోని నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్ల పొందడం అతని అవినీతికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. సీనియార్టీ ప్రకారం అర్హులైన వారికి మాత్రమే పట్లు కేటాయించామని పేర్కొన్నారు. సొసైటీ నిధుల ఖర్చు విషయంలో వారి ఆరోపణలు అవాస్తవమన్నారు. సబ్ జైలు వద్ద ఉన్న సొసైటీ ప్లాట్లలో వారి సొంత డబ్బుతో రోడ్లు వేయించుకున్నారని తెలిపారు. 2022లో సొసైటీకి జరిగిన ఎన్నికల్లో తమ పానెల్ ఓటమిపాలైందనే విషయాన్ని జీర్ణించుకోలేక రమేష్ కుమార్ తన సహజ స్వభావమైన అగ్రవర్ణాలపై అసత్య ఆరోపణలతో బ్లాక్ మెయిల్ చేస్తున్నారని చెప్పారు. సొసైటీకి ఏ మాత్రం సంబంధంలేని కె.వి శివారెడ్డి, చంద్రశేఖర్ సహకార అధికారి పేర్లను ఒక సామాజిక వర్గాన్ని కించపరచాలనే ఉద్దేశంతో ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటమి పరాభవాన్ని జీవించుకోలేక వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. వైఖరి మార్చుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. సమావేశంలో కార్యదర్శి పి.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ప్రసాద్, కార్యవర్గ సభ్యులు చిన్నయ్య, వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు రాఘవరెడ్డి, నరసింహయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లెక్కల కొండారెడ్డి

వైభవంగా హనుమాన్ చాలీసా

ప్రజాశక్తి-చెన్నూరు

మండల కేంద్రమైన చెన్నూరు ప్రధాన రామాలయంలో వెలసిన శ్రీ రాధాకృష్ణ మందిరం బృందావనంలో మంగళవారం హనుమాన్ చాలీసా కీర్తనలు, పూజలు కమిటీ నిర్వాహకులు. భక్త రామదాసు స్వామి శిష్య బృందం వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు వేద పండితులచే ఉత్సవ ఆంజనేయస్వామికి వివిధ రకాల అభిషేక పూజలు నిర్వహించారు. రాధాకృష్ణులకు ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు భక్త రామదాసు స్వామి బృందంచే హనుమాన్ చాలీసా కీర్తనలు భజనలు నిర్వహించారు. మధ్యాహ్నం నాణ్యంపల్లి గోవర్ధన్ వారి తల్లిదండ్రులు నాణ్యం పల్లి గంగన్న. తులసమ్మ. జ్ఞాపకార్థం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

భూహక్కు చట్టం రద్దు ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి - కడప

భూ హక్కు చట్టం రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న చంద్రబాబు నాయుడు చెప్పడం చాలా సంతోషించదగ్గ విషయమని కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొగ్గుల గుర్రప్ప నాయుడు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ చట్టాన్ని రద్దు చేయాలని ప్రజలు, న్యాయవాద సంఘాలు ఎన్ని విధాలుగా వైసిపి ప్రభుత్వానికి విన్న వించినప్పటికీ ఫలితం లేదన్నారు. ప్రస్తుతం అధికా రంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం భూ హక్కు చట్టాన్ని రద్దు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న చంద్రబాబు నాయుడు రెండవ ఫైల్ పై సంతకం చేస్తున్నందుకు ప్రజలు, న్యాయ వాదుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

రక్తదాతలను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - కడప

రక్త దాతలను ప్రోత్సహించాలని, ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానమని యునైటెడ్ ముస్లిం ఫోరం రాష్ట్ర కార్యదర్శి రఫిక్ ఖాన్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ స్పెషల్ అధికారి శివశంకర్ రెడ్డి 72వ సారి రక్తదానం చేసినందుకు జూన్ 14న రక్తదాతల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆర్కే రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో శివశంకర్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా రఫిక్ ఖాన్ మాట్లాడుతూ ఎక్కువ సార్లు రక్తదానం చేసిన రక్తదాత లను ప్రోత్సహించాలని కోరారు కార్యక్రమంలో నగర ప్రముఖులు మదర్ బాష, ఆర్కే సేవా సమితి అధినేత అబ్దుల్ షేక్ రాయల్ కరీముల్లా పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌ను కలిసిన రంజిత్ కుమార్

ప్రజాశక్తి - కడప అర్బన్

జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్‌ను ఆ పార్టీ రాయలసీమ ఎన్నికల నిర్వహణ కో-కన్వీనర్ పంద్రా రంజిత్ కుమార్ మంగళవారం మంగళగిరిలో కలిశారు. ఎన్నికల అనంతరం కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. రాయలసీమలో జనసేన క్రియాశీలకంగా పని చేసిందని, కూటమి అభ్యర్థుల విజయానికి కృషిచేసిన ప్రతి జనసేన కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కడపలో టిడిపి అభ్యర్థి మాధవిరెడ్డి విజయానికి కృషి చేసిన కార్యకర్తలను గుర్తించి వారికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, నామినేటెడ్ పదవుల్లో తగిన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.



పవన్ కల్యాణ్‌తో రంజిత్ కుమార్

అధ్వానం.. నెర్రవాడ-నాగాయపల్లె రోడ్డు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని నెర్రవాడ గ్రామం నుంచి నాగాయపల్లె గ్రామానికి వెళ్లే రహదారి చాలా అధ్వానంగా ఉంది. ఈ రహదారికి ప్రభుత్వం గతంలో నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టింది. అయితే కొందరు నిర్మాణం పనులకు అభ్యంతరం తెలపడఆగిపోయాయి. పంట పొలాలకు వెళ్లి ఈ దారి పూర్తిగా గుంతలమయం అయింది. ఈ మార్గాన నాగాయపల్లె, మొద్రాయపల్లె, సిద్దారెడ్డిపల్లె, సోమాపురం, బద్రిపల్లె గ్రామాల రైతులు పంట పొలాలకు వెళ్లే అవకాశం ఉంది. రహదారి అధ్వానంగా ఉండడంతో రైతులు దిగుబడులు వచ్చిన సందర్భంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడం తో రహదారి చాలా అధ్వానంగా తయా రైంది. ముఖ్యంగా నెర్రవాడ సమీపంలో బురద గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు కూడా అణువుగా లేకుండా పోయింది. చిన్న పిల్లలు, వృద్ధులకు వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు. ఎక్కడ కాలుజారి కింద గాయాలు అవుతాయోనని ఆందోళన చెందుతున్నారు. వాహనదారులు కూడా భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు ఉపయోగపడే ఈ రహదారిని పూర్తిస్థాయిలో బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



బురదమయమైన రహదారి

మలేరియాపై అవగాహన అవసరం : డాక్టర్ రేష్మ

ప్రజాశక్తి-కంభవారిపల్లి

మలేరియా వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా మండలంలోని గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రేష్మ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేష్మ మాట్లాడుతూ మలేరియా సోకిన వ్యక్తి సకాలంలో చికిత్స పొందకపోతే ప్రాణాంతకమవుతుందని, కావున చలితో కూడిన జ్వరం, చెమట పట్టడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, కడుపునొప్పి, వాంతులు, వికారం తదితర లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. మలేరియాను నిర్మూలించాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులు వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. అపరిశుభ్రమైన పరిసరాలు, నీటి నిల్వలలో దోమలు వృద్ధి చెంది మలేరియా వ్యాప్తికి దోహదపడు తాయన్నారు. దోమకాటు నుండి రక్షణకై దోమతెరలు వినియోగించాలని సూచించారు. మలేరియా జ్వరానికి పూర్తిస్థాయిలో ఉచిత చికిత్స ప్రభుత్వ ఆస్పత్రులలో లభిస్తుందని తెలిపారు. అనంతరం ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించి సీజనల్ వ్యాధులగు నీళ్ల విరోచనాలు, అతిసార, టైఫాయిడ్, కామెర్లు, డెండీ జ్వరాల పట్ల



ర్యాలీ చేపడుతున్న వైద్య సిబ్బంది

అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మాత శిశు సంరక్షణ సేవల ప్రగతిని సమీక్షించారు. వయోజన బిసిజి టీకాలను ఇంకా చాలా మందికి వేయాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ అర్చన, సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మి, పబ్లిక్ హెల్త్ నర్స్ రమాదేవి, ఆరోగ్య పర్యవేక్షకులు రుక్మిణి, పురుషోత్తం, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వీధి శునకాల సంరక్షణకు కృషి

లక్షలాది రూపాయలతో షెడ్డు నిర్మాణం
జంతు ప్రేమికురాలు ఆలూరు రమణమ్మ

ప్రజాశక్తి-చెన్నూరు

గత 15 సంవత్సరాలుగా శునకాలు (వీధికు క్కలు) సంరక్షణ కోసం కృషి చేస్తున్నారు చిరుద్యోగి ఆలూరు రమణ మ్మ. ఈమె భర్త నరసింహులు జిల్లా పరిషత్ లోని ఆర్డబ్ల్యూఎస్ శాఖలో పనిచేస్తున్న మృతి చెందడంతో భర్త ఉద్యోగాన్ని అది ,కారులు అటెండర్‌గా రమణమ్మను నియమించారు. ఉద్యోగం చేస్తూ చుట్టూ పక్కల ఉన్న శునకాలను దగ్గరకు తీసుకొని వాటికి తాను తెచ్చిన ఆహార పదార్థాలను శునకాలకు అంది స్తుంది. మూగ జీవాల సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో కడప నగరంలోని మీ సేవలో దరఖాస్తు చేసుకుంది. 2021లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, కేరింగ్ హెూం డ్స్ ఫౌండేషన్ అనిమల్స్, రిజిస్ట్రేషన్ చేసుకుంది ఈ మేరకు ప్రభుత్వ అను మతి కూడా పొందింది.సంస్థలో చైర్మన్ ఆలూరు హేమచంద్ర కుమార్ ఏడ ఎగురు సభ్యులు ఏర్పాటు చేసుకున్నారు. ఏడాది క్రితం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కమలాపురం-కడప జాతీయ రహదారి ప్రక్కన దుగ్గనపల్లి రెవెన్యూ పొలంలో రైతు రామచంద్రారెడ్డి దగ్గర నుంచి మూడు సంవత్సరాలకు ఎకరా 30 సెంట్లు భూమిని కౌలుకు తీసుకొని శునకాల కోసం షెడ్లు ఏర్పాటు చేశారు. చుట్టూ ముళ్లకంచె, తాగునీటి తొట్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 60 కి పైగా శునకాలను షెడ్లలో పెట్టి వాటికి ఆహార పదార్థాలు అన్ని ఇచ్చేందుకు ఒక సంరక్షకుని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు 6 లక్షల వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. రోగాల బారిన శునకాలకు దగ్గరికి తీసుకొని పశువైద్య శాలకు తీసుకువెళ్లి వాటికి చికిత్స చేసి దగ్గరుండి చూసుకుంటుంది. ప్రస్తు తం మూగజీవాల సంరక్షణ కేంద్రం వద్ద తాగునీటి సదుపాయం లేకపో వడంతో ట్యాంకర్ల ద్వారా శునకా లకు నీటిని తెప్పించుకున్నట్లు తెలి పారు. శునకాల కోసం రెండు ఎక రాలు స్థలం కేటాయించాలని స్పంద నలో కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. స్థలం కేటాయిస్తే అన్ని రకాల మూగజీవు లను సంరక్షించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి మూగ జీవాల సంరక్షణకు సహకరించాలని కోరారు.



శునకాలకు ఆహారాన్ని అందిస్తున్న రమణమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ జవహర్‌బాబు

ప్రజారోగ్య పరిరక్షణలో ఆశాలు కీలకం

ప్రజాశక్తి-కలకడ

ప్రజా ఆరోగ్య పరిరక్షణలో ఆశాల పాత్ర కీలమైందని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జవహర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే సందర్భంగా ఆశా వర్కర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజెండా ప్రకారం అతిసార నియంత్రణ, యజెస్‌జి స్కాన్ ప్రాముఖ్యత, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవ ఉపయోగం, గర్భనిర్ధారణ కిట్ల అవ సరం, వినియోగం, ఆశా యాప్ ఎలా సద్వినియోగం చేసుకోవాలో అనే అంశాలపై అవగాహన కల్పించారు. మలేరియా మాస ఉత్సవాలు చేయాలని గ్రామాల్లో విస్తృ తంగా పర్యటిం చాలని సూచించారు. మ్యాను వల్ పిట్లు, పాత టైర్లు , రోళ్లు తొలగించాలని, పాత కూలర్లు, టెంకాయ బొచ్చులు తొలగిం చాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జయ రామయ్య, పిహెచ్ ఎన్.సుబ్బ రత్న, ఆరోగ్య పర్యవేక్షకులు, రెడ్డెమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.



విద్యుత్ వెలుగులతో వెలుగు కార్యాలయం

వెలుగు కార్యాలయానికి విద్యుత్ కాంతుల శోభ

ప్రజాశక్తి- కలకడ

మండల కేంద్రమైన కలకడలో ఉన్న వెలుగు కార్యాలయానికి కాంతుల శోభ సంతరించుకుంది. అన్నమయ్య జిల్లా డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ ఆదేశాల మేరకు వెలుగు కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు ఎపిఎం రమేష్ తెలిపారు. బుధవారం చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పీడీ ఆదేశాల మేరకు వెలుగు కార్యాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు ఆయన తెలిపారు.

గాలీటమ్మకు పట్టు వస్త్రాలు సమర్పణ

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని వీరబల్లి వాస్తవ్యులు గాలివీటి విశ్వనాథరెడ్డి కుటుంబ సభ్యులు మంగళవారం గాలీటమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించారు. పట్టు వస్త్రాలతో పాటు సోలెం తిరగడానికి పల్లకిని కూడా వారే తయారు అందజేశారు. ప్రతి ఏడాది గాలిటమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించడం తమ కుటుంబానికి ఆనవాయితీగా వస్తుందని అన్నారు. పట్టణంలోని గేటు నుంచి బస్టాండ్ వరకు బాణసంచా పేల్చుతూ డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా గాలిటమ్మకు గుడి వరకు తెచ్చి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఊరేగింపులో పాల్గొన్న వారంద రికీ భోజన సదుపా యాన్ని పప్పిరెడ్డి ఉమామహేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పక్కిరెడ్డిగారిపల్లి గాలివీడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా వెళుతున్న వీరబల్లి వాస్తవ్యులు

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-రామాపురం

మహాభారత యజ్ఞంలో అన్న దానం చేయడం గొప్ప కార్యక్రమమని లక్కి రెడ్డిపల్లె మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నిర్వహి స్తున్న మహాభారత యజ్ఞంలో మంగళవారం రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం చేయడం తనకెంతో సంతృప్తిచ్చిందని అన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వస్తున్న ప్రజానీకానికి భక్తు లకు అన్నదానం చేయడం తనకు వరం లాంటిందని పేర్కొన్నారు. మహాభారత యజ్ఞం 18 రోజులపాటు నిర్వహించడం జరుగు తుం దని చెప్పారు. మహాభారత యజ్ఞంలో అన్న దానం చేసే దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రవికుమార్‌రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, దామోదర్ నాయుడు, మహేష్ పాల్గొన్నారు.



భోజనాన్ని అందిస్తున్న రమేష్‌రెడ్డి

మౌలిక వసతులు కల్పించాలి : డిప్యూటీ డిఇఒ

ప్రజాశక్తి-కంభంవారిపల్లి

ప్రయివేట్ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిప్యూటీ డిఇఒ కె.బాలాజీ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని గర్నిమిట్టలో గల పార్థ ప్రయివేట్ స్కూల్‌ను తనిఖీ చేసి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. తరగతి గదులలో వసతులను పరిశీలించి పాఠశాల యాజమాన్యానికి, ప్రిన్సిపల్‌కు పలు సూచనలు జారీ చేశారు.అనంతరం మండల విద్యా శాఖ కార్యాలయాన్ని సందర్శించి మండల విద్యాశాఖాధికారులకు, సిఆర్‌పిలకు పలు సలహాలు అందించారు. ఈనెల 13 నుంచి పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయని అన్ని పాఠశాలలు పరిశుభ్రంగా వుండేలా ప్రధానోపాధ్యాయులు చూసుకునేలా ఆదేశాలివ్వాలని అన్నారు. పాఠ్య పుస్తకాలు, విద్యార్థులకు అందించే కిట్లు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే అందించేందుకు విధిగా సిద్ధంగా వుండాలని తెలిపారు. పాఠశాలలు ప్రారంభం అయ్యాక తరగతి సంసిద్ధతా కార్యక్రమాలు తప్పక నిర్వహించాలన్నారు. మిషన్ లైఫ్ కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం అన్ని పాఠశాలల్లో ప్రధానో పాధ్యాయులు చూడాలని తెలిపారు. డిప్యూటీ డిఇఒ వెంట కెవిపల్లి ఎంఇఒలు పి.రెడ్డి బాషా, డి.సుబ్రమణ్యంరెడ్డి, క్లస్టర్ హెడ్ మాస్టర్లు వై.వెంకటరమణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డిప్యూటీ డిఇఒ

ఎఫ్‌పిఒ కోసం వెబ్‌సైట్ రూపకల్పన



వెబ్‌సైట్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులోని పీలేరు రైతు ఉత్పత్తిదారుల సంఘం కోసం స్థానిక సిఎన్ఆర్ డిగ్రీ కళాశాల తృతీయ ఏడాది విద్యార్థులు వెబ్‌సైట్ రూపకల్పన చేశారు. ఎపిమాస్ ఆధ్వర్యంలో 2018 నుంచి పీలేరు రైతు ఉత్పత్తి దారుల సంఘం నడుస్తోంది. ఈ సంఘం లో పీలేరు, కెవిపల్లి మండలాలకు చెందిన 800 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. వారందరూ ఇప్పటికే తమ ఉత్పత్తులను సంఘం ద్వారా విక్రయించు కుంటున్నారు. విక్రయాలలో మరింత అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్ ఉంటే బాగుంటుందన్న ఆలోచనతో పీలేరు కు చెందిన ప్రముఖ ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోధిషా వలి స్థానిక సిఎన్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ద్వారా వెబ్‌సైట్ తయారు చేయించారు. వెబ్‌సైట్ తయారీకి ప్రత్యేక నిపుణులు ఉన్నప్పటికీ విద్యార్థులకు రైతు సాధకబాధలపై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో విద్యార్థులను ఎంచుకున్నారు. సిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో బిఎస్‌సి ఎంపిసిఎస్ తృతీయ సంవత్సరం డిగ్రీ చదువుతున్న మహేష్, జయసింహ, గణేష్, హేమంత్, హరిప్రసాద్, వెంకటేష్ ,వెంకటేశ్వర, అయాన్ జట్టుగా ఏర్పడి, దాదాపు 20 రోజులు శ్రమించి, పీలేరు ఎఫ్‌పిఒ డాట్ ఒఆర్‌జి పేరుతో ప్రత్యేక వెబ్‌సైట్ తయారు చేశారు. తాము తయారుచేసిన వెబ్‌సైట్ విశేషాలు, దానిని ఉపయో గించుకునే విధానం, ఆన్‌లైన్‌లో క్రయవిక్రయాలు సాగించే విధానాలను మంగళవారం సిఎన్ఆర్ కాలేజీలో రైతులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటే లాభదాయక ఉపయోగాలు ఉంటాయన్న పలువురు అధికారుల సూచనల మేరకు వెబ్సైట్ తయారీకి పూనుకున్నామని తెలిపారు. తమకు సహకరించిన సిఎన్ఆర్ విద్యార్థులు, కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎపి మాస్ డైరెక్టర్ వినాయకరెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ భార్గవి, సిఇఒ ప్రత్యూష, డైరెక్టర్లు శ్రీనివాసులురెడ్డి, శ్రీదేవి, రెడ్డమ్మ పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులోని ఎంజెఆర్ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో జరిగిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని ఆ కళాశాల ఛైర్మన్ ఎంపి అవినాష్ కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన మెగా జాబ్ మేళాకు సుమారు 50కి పైగా వేర్వేరు కంపెనీలు, 985 మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. మేజిక్ బస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఈ మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో బిటెక్, ఎంటెక్, ఎంబిఎ, ఎంసిఎం, డిప్లొమా, ఇతర డిగ్రీ కోర్సులు, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు పాల్గొన్నారన్నారు. టెక్ మహీంద్రా, ట్రెన్డ్ ఇన్ఫర్మేషన్, జిఎస్ఎస్ గ్లోబల్, 24/7ఎఐ, రోబోట్-ఇడి, సాథర్లాండ్, టీం లీజ్, ఇఒఎస్ గ్లోబ్, క్యూస్ కార్ప్, అపోలో, ఫ్యూషన్ సిక్స్ యంగ్ మైండ్స్, గ్రీన్ బ్లిస్, కాలిబర్ హెచ్ఆర్, ఎయిర్టెల్ మొదలగు కంపెనీలు పాల్గొని ఇంటర్వ్యూలు జరిపాయని ఎంపికల అధికారి సందీప్ తెలిపారు. జాబ్ మేళాలో 398 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులు ఏడాదికి రూ.5.50 లక్షల మేరకు వేతనాన్ని పొందనున్నారని మేజిక్ బస్సు ఫౌండేషన్ ఇండియా ప్రతినిధి వెంకటేష్ చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ ఎంపి అవినాష్ కుమార్ రెడ్డి ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో మాట్లాడుతూ తమ కళాశాల నుంచి ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో వారు మరింత ఎదగాలని అభిలషించారు.



ఉద్యోగం పొందిన విద్యార్థులతో అధ్యాపక బృందం

అక్షర యోధుడికి నివాళి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఈనాడు పత్రికాధిపతి, రామోజీ గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.వి.సూర్య నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని జాప్ కార్యాలయంలో రామోజీరావు చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాడు దినపత్రిక స్థాపించి తెలుగు పత్రికా ప్రపంచంలో నవ శకానికి నాంది పలికారని చెప్పారు. ఈనాడు మీడియా సంస్థ ద్వారా నిజాలను నిర్భయంగా ప్రసారం చేసి సమాజాన్ని చైతన్య పరిచారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాదాల వెంకటేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మామిళ్ళ యల్లారెడ్డి, సూర్య బ్రాంచ్ మేనేజర్ ఎ. నాగరాజు, జిల్లా బ్యూరో రంగయ్య, ఎన్‌యుజెఐ మాజీ సభ్యులు జ్యోతి జార్జి, సికె దిన్నె రిపోర్ట్ కానగల సుబ్బరామయ్య పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : రామోజీరావుకు గండికోట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం జమ్మలమడుగు పట్టణంలో పెన్షనర్స్ భవన్‌లో సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో గండికోట చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి చేరుకూరి వీరయ్య, దేవదానం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇలియాస్‌బాషా

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పెంపునకు కృషి

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడానికి రాష్ట్రోపాధ్యాయ సంఘం కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇలియాస్‌బాషా, సంగమేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎస్‌టియు కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొలువుదీరనున్న నూతన ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అందులో భాగంగా ఎస్‌టియు పక్షాన నూతన ప్రభుత్వ పెద్దలను కలిసి విద్యారంగ సంస్కరణలపై త్వరలో ప్రాతినిధ్యం చేస్తామని తెలిపారు. ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి గత ప్రభుత్వం జారీ చేసిన 117జిఒ రద్దు చేయాలని పేర్కొన్నారు. 50 మంది విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఎల్ఎఫ్ఎల్ పోస్ట్‌ను అదనంగా కేటాయించాలని చెప్పారు. విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి ఉన్నత పాఠశాలకు గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుని, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి అప్పర్ ప్రైమరీ పాఠశాలకు ఒక వ్యాయామ ఉపాధ్యాయ పోస్టును కేటాయించాలని తెలిపారు. ఉన్నత పాఠశాలలో తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఉన్నత పాఠశాలలో నాణ్యమైన బోధనకై వారానికి 30 నుంచి 32 పీరియడ్లు ఉపాధ్యాయులకు కేటాయించేలా చూడాలని చెప్పారు. ఉన్నత పాఠశాలలో 1:40 రేషియోలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కేటాయించాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో 1:20 నిష్పత్తిలో ఎస్ జి టి పోస్టులను కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబోతున్నట్లు పేర్కొన్నారు. అన్ని రకాల బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని, పాఠశాలలో జరిగే సివిల్ వర్క్స్‌ను ఇంజినీరింగ్ విభాగానికి కేటాయించాలని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.సురేష్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్ చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే విమర్శలు హాస్యాస్పదం

ప్రజాశక్తి - రాయచోటి

రాయచోటి ,రాష్ట్రంలో జరిగిన చిన్న చిన్న సంఘటనలను మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి విమర్శలు చేయడం హాస్యాస్పదమని లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఐదేళ్లుగా రాష్ట్రంలో, రాయచోటి వర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరిగాయని అప్పుడు స్పందించకపోగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు పూర్తి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. రాయచోటి జిల్లా కేంద్రం ముసుగులో పట్టణం చుట్టుపక్కల భూములను ఆక్రమాలకు గురి చేశారని, మీరు చెప్పిన విధంగానే విచారణ తప్పకుండా చేయిస్తామని తెలిపారు. 15 సంవత్సరాలుగా ఇతర నాయకుల సహకారంతో ఎమ్మెల్యేగా గెలుపొందుతూ వచ్చారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎన్నికలలో ఎన్ని కోట్లు ఖర్చు చేశారో బహిరంగంగా చెబితే నియోజకవర్గ ప్రజలు వినితరిస్తారన్నారు.



కుష్టు వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

కుష్టు వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి-కలకడ

కుష్టువ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జవహర్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్ఠు, అంగవైకల్యం కేసులకు ప్రతి నెల 10న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధిగ్రస్తులను ఒక కుర్చీలో కూర్చొబెట్టి కాళ్లు మునిగే వరకు టబ్బులో కాళ్ళను పూర్తిగా పెట్టి నీటితో నానిన తర్వాత గరుకరాయితో శుభ్రపరచుకోవటం వలన చర్మం చాలా మృదువుగా ఉంటుందన్నారు. వేప నూనెతో కాళ్లకు చేతులకు పూసుకోవడం వలన చర్మం మృదువుగా తయారవుతుందని తెలిపారు. ఇలా చేయడం వల్ల కాళ్ళకు ఉన్న పుండ్లు నయం అవుతాయని అన్నారు. కాళ్లకు, చేతులకు అల్సర్ ఉన్నా కూడా ఇది చేయుట వలన అది పూర్తిగా మారిపోతుందని చెప్పారు. రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఒ జయరామయ్య స్టాఫ్ నర్సు జె.భారతమ్మ, ఎంఎల్‌హెచ్‌పిబి అశ్విని, ఎఫ్ఎన్ఒబి అలివేలు, మంగబాయ్ అటెండర్ సునీత పాల్గొన్నారు.



చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ముక్కా, ఎమ్మెల్యే శ్రీధర్

చంద్రబాబుకు సన్మానం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబును రైల్వేకోడూరు టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రూపానందరెడ్డి సతీమణి ముక్కా వర లక్ష్మి, తనయుడు సాయివికాస్‌రెడ్డి ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజక వర్గంలో టిడిపి ఇన్‌ఛార్జిగా నియమించినందుకు కూటమి అభ్యర్థి ఆరవ శ్రీధర్‌ను గెలిపించి బహుమతిగా ఇచ్చి మాట నిలబెట్టుకున్నానని చంద్ర బాబుకు అన్నారని తెలిపారు. శ్రీధర్‌ను గెలిపించినందుకు చంద్రబాబు అభినందించారని రూపానందరెడ్డి తెలిపారు.

నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్/రాజంపేట అర్బన్

నీట్ పరీక్ష-2024 ఫలితాల నిర్వహణపై విద్యార్థులు తల్లిదండ్రులు నుంచి అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నందున సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ, ఉపాధ్యక్షులు రమణ మంగళవారం వేర్వేరు ప్రకటనలో డిమాండ్ చేశారు. నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టిన ఎన్‌టిఎ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు అభ్యం తరాలు వ్యక్తం అవుతున్నందున ఎన్‌టిఎ పారదర్శకత పరీక్ష నిర్వహణపై ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నీట్ పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రంలోని ఒకే సీరియల్ నంబర్లతో కూడిన విద్యార్థులకు ర్యాంకులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థులు దీనిపై తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న ఎందుకు ప్రభుత్వం స్పందించడం లేదని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా సుమారు 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న అంశం కనుక నీట్ పరీక్ష నిర్వాహణ ఎన్ టి ఎ వ్యవహరించిన తీరుపై పూర్తిస్థాయి విచా రణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయా లన్నారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఇద్దరు బలి

ఫ్రిడ్జ్ డోర్ తీస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై మహిళ మృతి
ఆమెను కాపాడబోయి మరొకరు మృత్యువాత
లో, హై ఓల్టేజీ సమస్యతోనే సంఘటన
ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలి : సిపిఎం



మృతి చెందిన పేరూరు కొండయ్య



రిమ్స్‌లో గంగమ్మ మృతదేహాన్ని పరిశీలిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఇద్దరు బలి అయ్యారు. రెండు రోజుల నుంచి విద్యుత్ హై వోల్టేజ్ వస్తున్నా నిర్లక్ష్యం వహించడంతో రెండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. సిపిఎం మండల కార్యదర్శి కోనేటి నరసయ్య తల్లి తన ఇంటిలో ఫ్రిడ్జ్‌డోర్ తీస్తుండగా విద్యుత్‌షాక్ గురయ్యారు. ఆమెను కాపాడబోయి మరొకరు విద్యుదాఘాతానికి గురయ్యారు. ప్రమాదంలో ఇద్దరూ ప్రాణాలు విడిచారు. ఈ విషాధకర సంఘటన మండల పరిధిలోని ఇబ్రహీంపేట ఎస్‌సి కాలనీలో చోటు చేసుకుంది. వివరాలు..

ఇబ్రహీంపేటకు చెందిన కోనేటి గంగమ్మ (65) మంగళవారం తన ఇంటిలోని ఫ్రిడ్జ్‌ను తెరిచేందుకు ప్రయత్నించగా విద్యుత్ షాక్ కొట్టడంతో ఆమె గట్టిగా అరిచింది. ఆసమయంలో అక్కడే ఉన్న కొండయ్య (51) అనే వ్యక్తి ఆమెను కాపాడబోయి తాను విద్యుత్‌షాక్ గురయ్యాడు. ఈ సంఘటనలో గంగమ్మ అక్కడికక్కడే మృచెందింది. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న కొండయ్యను స్థానికులు 108 వాహన సాయంతో ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అప్పటికే అతనూ మృతిచెందాడు. వారిద్దరి మృతితో రెండు కుటుంబాల్లో విషాధచాయలు అలుముకున్నాయి. కాగా మృతుడు కొండయ్య వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. అతనికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. కొండయ్య మృతితో అతని కుటుంబం వీధిన పడింది.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే..

ఇబ్రహీంపేట గ్రామంలో తరచూ విద్యుత్ సరఫరాలో లో, హై ఓల్టేజీ సమస్య ఉందని స్థానికులు పేర్కొన్నారు. విద్యుత్‌శాఖాధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోలేని వాపోయారు. అధికారుల నిర్లక్ష్యంతోనే రెండు ప్రాణాలు పోయాయని ఆరోపిస్తున్నారు. గతంలో లో, హై ఓల్టేజీ సమస్యతో ఇళ్లల్లోని విద్యుత్ పరికరాలు కాలిపోయాయని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో నెలకొన్న సమస్యను పరిష్కరించి భవిష్యత్‌లో ప్రజల ప్రాణాలు పోకుండా కాపాడాలని కోరారు.


మృతుల కుటుంబానికి రూ. 25 లక్షలు చెల్లించాలి : సిపిఎం

కడప అర్బన్ : ఒంటిమిట్ట మండలం పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన కోనేటి గంగమ్మ (65) పేరూరు కొండయ్య (51) విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి ఇళ్లకు అధిక విద్యుత్ రావడం వల్ల ఇద్దరు నిండు ప్రాణాలు కోల్పోయారు. విద్యుత్ అధికారులు బాధ్యత వహించి వారికి కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు అన్వేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇద్దరి మృతదేహాలను రిమ్స్‌లో సిపిఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వల్ల హై వోల్టేజ్ రావడం కోనేటి గంగమ్మ ఇంటిలో ఫ్రిడ్జ్ తీస్తుండగా విద్యుత్ షాక్ కొట్టి అక్కడ అక్కడే మృతి చెందిందని పేర్కొన్నారు. ఆమెను కాపాడబోయి పేరూరు కొండయ్య మృతి చెందారని తెలిపారు. దీనికి పూర్తి బాధ్యత విద్యుత్ ఉన్నత అధికారులు ఎఇ, ఎడి, డిఇలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఒంటిమిట్ట మండలం సిపిఎం మండల కార్యదర్శి కోనేటి నరసయ్య తల్లి కోనేటి గంగమ్మ , పేరూరు కొండయ్య మృతులను పరిశీలించారు. సిపిఎం మండల కార్యదర్శి నరసయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో సిద్దవటం సిపిఎం మండల కన్వీనర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో 'నారాయణ' విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి - కడప అర్బన్

జెఎన్‌టియు అనంతపురం విడుదల చేసిన ఇఎపిసిఇటి ఫలితాలలో కడప నారాయణ కళాశాల విద్యార్థులు తమ హవా కొనసాగించారని డిజిఎం రామమోహన్‌రెడ్డి, కోర్ డీన్ చంద్రకిషోర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీలో విద్యార్థులు ర్యాంకులు సాధించారని చెప్పారు. పి. బింద్ర -438, ఎం.హసీనా-536, కె. సారాఖానం-679, సి. హితేష్‌రెడ్డి-868 ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల ప్రోత్సాహంతో ఘన విజయం సాధించారని తెలిపారు. విద్యార్థులు మాట్లాడుతూ తాము ర్యాంకులు సాధించడానికి నారాయణ అకాడమీ ప్రణాళిక, అధ్యాపకుల ప్రోత్సాహంతో కారణమని చెప్పారు. విజయానికి దోహదపడిన నారాయణ యాజమాన్యానికి, అధ్యాపక బృందానికి, డీజీఎం రామ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపల్ మురళీమోహన్, వెంకటస్వామి, రాఘవరెడ్డి సుధాకర్ రెడ్డి సౌజన్య సుమన్ ఏజీఎం చెన్న కృష్ణారెడ్డి వెంకటరామిరెడ్డి ప్రతాపరెడ్డి కేశవరెడ్డి అభినందించారు.



విద్యార్థులతో చంద్ర కిషోర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి

ప్రత్యేక హోదా కోసం డిమాండ్ చేయండి

ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాలని ఎన్‌డిఎ కూటమిలో ఉన్న టిడిపి, జనసేన డిమాండ్ చేయాలని వైసిపి ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి సూచించారు. స్థానికంగా మంగళవారం తన కార్యాలయంలో రామసుబ్బారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ బిజెపికి దేశంలో అనుకున్న సీట్లు రాకపోవడంతో ఖచ్చితంగా కూటమిలో ఉన్న పార్టీలపై ఆధారపడాల్సి వస్తుందన్నారు. ఇదే సమయంలో బిజెపి తర్వాత టిడిపి అత్యధిక స్థానాలతో రెండవ స్థానంలో ఉన్నందున రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి, పరిశ్రమలు, ప్రత్యేకహోదా కోసం డిమాండ్ చేయా లన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి అత్యధిక స్థానాలను కైవసం చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో వైసిపి నాయకులు, కార్యకర్తలపై టిడిపి శ్రేణులు దాడులకు పాల్పడడం సరైంది కాదన్నారు. వాటిని వెంటనే ఆపాలని ఆయన కోరారు. పోలీసులకు కూడా లా అండ్ ఆర్డర్ సమస్య లేకుండా వ్యవహరించాలన్నారు. కడప స్టీల్ ప్లాంట్ కోసం కృషి చేయాలన్నారు. నిరుద్యోగభృతి, ఉద్యోగ అవకాశాలు, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రామసుబ్బారెడ్డి కోరారు. కార్యక్రమంలో పొన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజీనామా

ప్రజాశక్తి - ముద్దనూరు

ఎర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ఎం.ఉమాదేవి తన చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి అనుకూలమైన ఫలితాలు రానందున నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేసినట్లు తెలిపారు. మంగళవారం ఎర్రగుంట్ల మార్కెట్ యార్డ్ సెక్రటరీ ప్రసాద్‌రెడ్డికి తన రాజీనామా పత్రాన్ని అందజేసినట్లు ఉమాదేవి పేర్కొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన రామ్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వ్యక్తి పప్పుగారి రామ్మోహన్‌రెడ్డి అని రిటైర్డ్ డిప్యూటీ డిఇఒ నాగమునిరెడ్డి ప్రశంసించారు. వైఎస్ రాజారెడ్డి జూనియర్ కళాశాలలో మంగళవారం రామ్మోహన్‌రెడ్డి ఉద్యోగ విరమణ సన్మానసభను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమునిరెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ అందరి మన్ననలు పొందాలన్నారు. అప్పుడే పనిచేసే వ్యక్తికి సంతోషంగా ఉంటుందన్నారు. సింహాద్రిపురం ఎంఇఒ శ్రీనివాసులు మాట్లాడుతూ రామ్మోహన్‌రెడ్డి బి.చెర్లోపల్లిలో ఉపా ధ్యాయుడిగా పనిచేస్తూ గ్రామస్తులతోపాటు ఉపాధ్యాయుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. సన్మాన గ్రహీత రామ్మో హన్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో అందరి సహకారంతో తాను ఎక్కడ పని చేసినా ఆ పాఠశాల అభ్యున్నతికి, విద్యార్థుల ఉన్నత స్థాయికి ఎదగడానికి తన వంతు కృషి చేశానని పేర్కొన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు పప్పుగారి రాములు, రామ్మోహన్‌రెడ్డి, వెంకటలక్ష్మమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు బండి విశ్వనాథరెడ్డి, కొండాపురం, చింతకొమ్మదిన్నె ఎంఇఒలు ఓబులేసు, వెంకట్రామిరెడ్డి, ఎంఇఒ-2 శారద, సింహాద్రిపురం శ్రీ సంగ మేశ్వర పాఠశాల వ్యవస్థాపక సభ్యులు ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.



సన్మానిస్తున్న రిటైర్డ్ డిప్యూటీ డిఇఒ నాగమునిరెడ్డి

ఖర్జూర సాగుపై రైతుల్లో ఆసక్తి

ప్రభుత్వం ప్రోత్సహించాలని రైతుల వేడుకోలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం కోసం అన్నదాత ఎంతో కష్టిస్తాడు. సాధారణంగా పులివెందుల ప్రాంతంలో ఉద్యాన, ఆహార ధాన్యాల, వాణిజ్య, ఆకుకూరలు వంటి పంటలు సాగు చేస్తారు. దశాబ్దాల కాలంగా ఇలాంటి పంటలనే సాగు చేస్తూ వస్తున్న రైతన్నకు కొత్త సాగుపై దృష్టి సారించాడు. ప్రస్తుతం ఖర్జూర పంట రైతు ఇంట కాసులను కురిపిస్తోంది. ఇలాంటి కొత్త రకపు సాగును రైతులు ఇప్పుడిప్పుడే అలవాటు చేసుకోవడం కనిపిస్తోంది. ఖర్జుర పంట పులివెందుల నియోజకవర్గంలో అక్కడక్కడ సాగు చేసినట్లు తెలుస్తోంది. వీటి దిగుబడి కూడా వసుధ సమయంలో మార్కెట్లో కనిపిస్తోంది. వీటి ధర కిలో రూ.200 వరకు విక్రయిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఇవి ఆరోగ్యానికి కూడా ఎంతో శ్రేష్టమైనమని వైద్యులు సూచిస్తారు. ఖర్జూర పంట సాగుపై పులివెందుల నియోజకవర్గ ప్రాంత రైతులు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. ఎడారి దేశాలైన అరబ్ దేశాలలో పండే ఈ ఖర్జూర పంట సీమ ప్రాంతంలో కూడా సాగు చేస్తూ రైతులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. సాగు సమయంలో కాస్త ఖర్చు ఎక్కువైనప్పటికీ నాలుగు లేదా ఐదు సంవత్సరాల నుండి చేతికందడం ప్రారంభమవుతుందని సాగు రైతులు చెబుతున్నారు. ఒక్కసారి మొక్కలు నాటితే 7 లేదా8 దశాబ్దా లపాటు పంట దిగుబడి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ఖర్జూర మొక్క లను నాటే ముందు భూసార పరీక్షలు చేయించుకోవాల్సి ఉంది. తద్వారా సాగుకు అనుకూలమా లేదా అనేది ఈ పరీక్షలు ద్వారా తెలుసుకోవాల్సిన అవసరం రైతులకు ఉంది. కర్నూలు జిల్లా బనగానపల్లి సమీపంలోని యాగంటి కృషి విజ్ఞాన కేంద్రంలో భూసార పరీక్షలు చేయించినట్లు ఓ రైతు తెలిపాడు. ఎకరానికి 78 మొక్కలు నాటాలని, వాటిలో 70 ఆడ మొక్కలు, 8 మగ మొక్కలు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రస్తుతం ఖర్జూర మొక్కలు తమిళనాడు రాష్ట్రంలోని క్రిష్ణగిరి మండలం నుంచి కొనుగోలు చేయవచ్చని రైతు వెల్లడించారు. ప్రస్తుతం పులివెందుల నియోజకవర్గంలో కృష్ణా జలాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వాలు స్పందించి ఖర్జూర పంట సాగు చేసే రైతులకు ఏదైనా వెసులుబాటు కల్పిస్తే బాగుంటుందన్న అభిప్రా యం రైతుల్లో వ్యక్తమవుతోంది. ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.



కేంద్ర మంత్రివర్గ కూర్పులో రాష్ట్రానికి అన్యాయం

ప్రజాశక్తి - వేంపల్లె



ఎన్.తులసిరెడ్డి

కేంద్ర మంత్రివర్గ కూర్పులో రాష్ట్రానికి అన్యాయం జరగడంతోపాటు టిడిపి పట్ల చిన్న చూపు చూశారని పిసిసి మీడియా చైర్మన్ ఎన్. తులసిరెడ్డి తెలి పారు. మంగళ వారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 29 మంది ఎంపీలున్న మధ్య ప్రదేశ్‌కు 5 మంది మంత్రి పద వులు, 28 మంది ఎంపీలు ఉన్న కర్ణాటకకు 5 మంత్రి పదవులు, 26 మంది ఎంపీలు ఉన్న గుజరాత్‌కు 5 మంత్రి పదవులను కట్టబెట్టారన్నారు. అలాగే 25 మంది ఎంపీలు ఉన్నా రాజస్థాన్ 5 మంత్రి పదవులు దక్కగా, 25 మంది ఎంపీలు ఉన్నా ఆంధ్ర ప్రదేశ్‌కు 3 మంత్రి పదవులు మాత్రమే దక్కడం శోచనీ యమన్నారు. మంత్రి పదవుల్లోనే రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. కేంద్ర క్యాబినెట్‌లో 30 మంది క్యాబినెట్ మంత్రులు ఉండగా.. అందులో 25 మంది బిజెపి వారు, 5 మంది మిత్ర పక్షాల వారు ఉన్నట్లు చెప్పారు. మిత్ర పక్షాల్లో ఒక ఎంపీ ఉన్న హెచ్‌ఎం పార్టీకి 1 మంత్రి పదవి, ఇద్దరు ఎంపీలున్న జెడిఎస్‌కు 1 మంత్రి పదవి, 5 మంది ఎంపీలున్న ఎల్‌జెపికి 1 మంత్రి పదవి దక్కినట్లు వివరించారు. 12 మంది ఎంపీలున్న జెయుడి పార్టీకి 1 మంత్రి పదవి దక్కగా, 16 మంది ఎంపీలున్నా ఆంధ్రప్రదేశ్‌కు 1 మంత్రి పదవే దక్కినట్లు చెప్పారు. రాష్ట్రానికి చెందిన రామ్మోహన్ నాయుడుకు పౌర విమానయాన శాఖ మంత్రి దక్కిందని చెప్పారు. పౌర విమానయాన శాఖ సామాన్య ప్రజలకు సంబంధించింది కాదన్నారు. కేంద్రంలో బిజెపికి సొంతంగా పూర్తి మెజార్టీ లేదన్నారు. టిడిపిపై ఆధార పడిం దన్నారు. ఈసారి చంద్రబాబు కేంద్రంలో చక్రం తిప్పుతారని అందరూ భావించారని.. అలా జరగలేదన్నారు. కాపురం చేసే లక్షణం కాలి గోటి కాడనే కనిపిస్తుందన్నట్లు కేంద్ర క్యాబినెట్ కూర్పులోనే తేలి పోయిందని విమర్శించారు. ఇక ప్రత్యేకహోదా, విభజన చట్టంలోని అంశాలు ఏ మేరకు అమలవుతాయో తెలుస్తుందన్నారు.

విభజన హామీలపై దృష్టి పెట్టాలి

ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన విభజన హామీలపై టిడిపి ప్రభుత్వం దృష్టి పెట్టాలని పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ధృవకుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరుగిందన్నారు. ఎపికి అన్యాయం చేసిన ఎన్డీఏ కూటమికి టిడిపి మద్దతు ఇవ్వడం శోచనీయమన్నారు. ఎన్డీఏ కూటమిలో భాగస్వామి అయి సిఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు ప్రత్యేకహోదా కోసం మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. ఏ హామీతో ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారో ప్రజలకు సమాధానం ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఆందోళనలు చేయాల్సి వస్తుందని తెలిపారు.



సంఘీభావం తెలుపుతున్న టిడిపి నాయకులు

రాజధాని రైతులకు టిడిపి నాయకుల సంఘీభావం

ప్రజాశక్తి - చాపాడు

చాపాడు మండల టిడిపి నాయకులు మాజీ జడ్పీటీసీ మేకల బాబు, మాజీ ఎంపీపీ వైవి సుబ్బారెడ్డి, బీసీ నాయకులు శేషగిరి మంగళవారం రాజధాని అమరావతి కోసం సుదీర్ఘ పోరాటం చేసిన మహిళా శిబిరంలో పోరాట యోధులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాటా డుతూ రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురి చేసిందన్నారు. సీఎంగా చంద్రబాబు రైతులకు తగిన న్యాయం చేస్తారన్నారు.

పాత విద్యుత్ స్తంభాలను తొలగించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రమాదకరంగా మారిన పాత విద్యుత్ స్తంభాలను తొలగించాలని కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి కోరారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని మత్స్య కాలనీ వద్ద ఉన్న పాత విద్యుత్ స్తంభాలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను మార్చాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



స్తంభాన్ని పరిశీలిస్తున్న శివచంద్రారెడ్డి

నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

జమ్మలమడుగు రూరల్ :



మాట్లాడుతున్న వీరనాల శివకుమార్

నీట్ - 2024 ఫలితాలు, నీట్ పరీక్ష నిర్వహణపై విద్యార్థులు, తల్లిదండ్రులు నుండి అనేక అను మానాలు వ్యక్తమ వుతు న్నందున పరీక్ష నిర్వహణ తీరుపై సమగ్ర విచారణ నిర్వహించి న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎన్జీవో కార్యాలయ ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ 2024 నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టిన ఎన్టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు, అభ్యంతరాలు ఉన్నాయన్నారు. పార దర్శకత పరీక్ష నిర్వహణపై ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నీట్ పరీక్ష ఫలితాల్లో ఒకే పరీక్ష కేంద్రం గల ఒకే సీరియల్ నెంబర్లతో కూడి ఉన్న విద్యార్థులకు ర్యాంకులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థులు దీనిపై తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేశారన్నారు. పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. దీనికి కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి నంద్యాల తులసీశ్వర యాదవ్, జిల్లా కమిటీ సభ్యుడు ప్రసాద్, పట్టణ సహాయ కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.



సిఎం ప్రమాణానికి వెళ్లిన టిడిపి నాయకులు

సిఎం ప్రమాణ స్వీకారానికి తరలివెళ్లిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవానికి పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలం నుంచి టిడిపి నాయకులు తరలి వెళ్లారు. మంగళవారం సాయంత్రం మండలం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు విజయవాడకు వెళ్లారు. గురజాల నుంచి టిడిపి బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లోమడ మురళీమోహన్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. ముందుగా సింహాద్రిపురం లోని సాయిబాబా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నిమ్మనపల్లి : టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా నిమ్మనపల్లి మండలం నుంచి టిడిపి మండల అధ్యక్షులు పుర్రా వెంకటరమణ ఆధ్వర్యంలో టిడిపి, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు విజయవాడకు భారీగా తరలివెళ్లారు. మండలం నుంచి బస్సులలో, ఇతర వాహనాలలో సుమారు 200 మందికి పైగా భారీగా తరలి వెళ్లినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు సుపరి పాలన అందించే దిశగా కూటమి అభ్యర్థులు ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. **రాజంపేట అర్బన్ :** 13 వ తేదీ గన్నవరం మేధ ఐటీ పార్క్‌లో జరగనున్న నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాజంపేట నుంచి టిడిపి నాయకులు తరలి వెళ్లారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, గీతాంజలి రమణ, డాక్టర్ నవీన్, సంజీవ రావు, వెంకటేశ్వర్లు నాయుడు, దర్మి శెట్టిరమణలు తరలి వెళ్లారు.

చాపాడు :ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్య మంత్రిగా విజయవాడలో ప్రమాణస్వీకారం చేస్తున్న చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవానికి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి నాయకులు విజయ వాడకు తరలి వెళ్లారు. నియోజకవర్గ బీసీ నాయకుడు, ఎమ్మెల్యే తమ్ముడు పుట్టా ప్రభాకర్ యాదవ్, అల్లాడుపల్లి పెరుగు నారాయణ యాదవ్, బద్రిపల్లి నాయకుడు గుత్తి నారా యణ, కిషోర్, మిల్లు శ్రీను, నాయకులు వెళ్లారు.

– చాపాడు మండల అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అమరావతిలో చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే పుట్టా ప్రమాణ స్వీకార మహోత్సవానికి నాయకులు తరలివెళ్లారు. టిడిపి మండల నాయకులు సుదర్శన్ యాదవ్, మునిశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మైదుకూరు పార్టీ కార్యాలయం నుండి విజయవాడకు బస్సులు కూడా ఏర్పాటు చేశారు.



చాపాడు మండలం నుంచి..

చోరీ కేసులో నిందితుడు అరెస్టు

వెండి ఆభరణాలు, మోటర్ సైకిల్ స్వాధీనం



స్వాధీనం చేసుకున్న వెండి ఆభరణాలను చూపిస్తున్న డిఎస్‌పి వినోద్‌కుమార్

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక పులివెందుల రోడ్డు టీచర్ కాలనీ సమీపంలో జరిగిన చోరీ కేసులో శివకుమార్ అనే నిందితుడ్ని అరెస్టు చేసినట్లు పులివెందుల డిఎస్పీ వినోద్‌కుమార్ తెలిపారు. వేంపల్లె పోలీసుస్టేషన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జనవరి 23న రాయచోటిలో నివాసం ఉంటున్న శివకుమార్, చిన్న వేంపల్లెలోని హనుమాన్ జంక్షన్‌లో టివిఎస్ స్టార్ సిటీ ఎపి 39 హెచ్ డబ్ల్యు 7962 నెంబరు గల మోటర్ సైకిల్‌ను చోరీ చేశారన్నారు. ఆ మోటర్ సైకిల్‌లో శివకుమార్, చిన్న టీచర్స్ కాలనీ సమీపంలోని రామాలయం వద్ద మోటర్ సైకిల్‌ను కంప చెట్ల మధ్య దాచి పెట్టి, రామాలయంలో దొంగత నానికి వెళ్లినట్లు చెప్పారు. రామాలయం వద్ద చిన్న బయట కాపలా ఉండగా శివకుమార్ ఆలయం తాళాలు పగులగొట్టి లోనికెళ్లాడని తెలిపారు. గర్భగుడిలో ఉత్సవ విగ్రహాలపై ఉన్న వెండి కిరీటాలు, వెండి అభయ హస్తం, బంగారు మంగళ సూత్రం దొంగలించినట్లు చెప్పారు. అనంతరం వాటితో మోటర్‌సైకిల్‌లో వెళ్లి వీరన్నగట్టుపల్లె సమీపంలోని ఇడుపులపాయ అడవిలో చోరీ చేసిన వెండి వస్తువులను దాచి పెట్టినట్లు చెప్పారు. బంగారు తాళిబొట్టును జనవరి 26న పీలేరులో రూ.10 వేలకు విక్రయించారు. వచ్చిన డబ్బుతో జల్సాలకు పాల్పడినట్లు డిఎస్‌పి వివరించారు. గతంలో వీరిపై దొంగతనాల కేసులు ఉన్నట్లు తెలిపారు. వీరిని పట్టుకునేందుకు టీం వేశామన్నారు. దాచిపెట్టిన వెండి ఆభరణాలను తీసుకొని అమ్ము కొనేందుకు శివకుమార్ మోటర్ సైకిల్‌లో వాటిని తీసుకొని వెళ్లుతుండగా వీరన్నగట్టుపల్లె సర్కిల్ వద్ద హెడ్ కానిస్టేబుల్ వర్మ, కానిస్టేబుల్ మహేష్ సోమవారం సాయంత్రం తనిఖీ చేశారు. వెండి ఆభరణాలు బయటపడ్డాయన్నారు. శివకుమార్‌ను రిమాండ్‌కు పంపినట్లు వివరించారు. నిందితుడు శివకుమార్ నుండి శ్రీరాముడి, సీత, లక్ష్మణ, విఘ్నేశ్వరుని వెండి కిరీటాలు, వెండి అభయహస్తం, కవచాలు, మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వెండి కిరీటాల విలువ రూ.లక్ష 30 వేలు, మోటర్ సైకిల్ విలువ రూ.80 వేలు రికవరీ చేసినట్లు చెప్పారు. నిందితుడ్ని పట్టుకునేందుకు సాహసించిన హెడ్ కానిస్టేబుల్ వర్మ, కానిస్టేబుల్ మహేష్‌ను డిఎస్పీ వినోద్ కుమార్ అభినందించారు. సమావేశంలో సిఐ చాంద్ బాషా పాల్గొన్నారు.

దోమకాటుతో ప్రమాదకరమైన వ్యాధులు




ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి - చాపాడు

దోమకాటు ప్రమాదకరమని వైద్యులు తెలిపారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా మంగళవారం చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి.రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మలేరియా వ్యతిరేక మాసోత్సవం పురస్కరించుకొని లక్ష్యానికి చేరువలో మలేరియా రహిత సమాజం ప్రపంచ వ్యాప్త ఆరోగ్య సమతుల్యత సాధనకు మలేరియా వ్యతిరేకపోరాటన్ని వేగవంతం చేద్దామన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు గుడ్లు పెట్టి ఉత్పత్తి చేస్తాయన్నారు. దోమల వలన మలేరియా, డెంగీ, చికెన్ గున్య, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులు వస్తాయన్నారు. ఇంటి మురికి కాలువలో చెత్త చెదారం వేయకూడదన్నారు. మురికి నీరు నిల్వ లేకుండా పారేలా చూడాలన్నారు. ఇంటి పరిసరాల్లో పనికి రాని, పడవేసిన తొట్లు, డబ్బాలు, టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల కుండీలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమలు ఉత్పత్తి అవుతాయన్నారు. అన్ని జాతీయ కార్యక్రమాలు సజావుగా చేయాలని, అన్ని వైద్య సేవలు అంతర్జాలంలో నమోదు చేయాలని డాక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ కావ్య మాధురి, మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, ఆశా నోడల్ అధికారి సుకన్య, సూపర్‌వైజర్స్ బాబురెడ్డి, సరస్వతి , ఏఎన్ఎంలు, ఆశా కార్యాకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి మఠం : మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలో స్థానిక వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 30 తేదీ వరకు మలేరియా వారోత్సవాలు జరుగుతాయన్నారు. మలేరియా వ్యాధి రాకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. మంగళవారం ప్రధాన



రికార్డులు పరిశీలిస్తున్న డాక్టర్ సంపత్‌కుమార్

మంత్రి సురక్ష అభియాన్ కార్యక్రమాన్ని స్థానిక డాక్టర్ సంపత్ కుమార్ నిర్వహించారు. హెల్త్ సూపర్వైజర్ ఎల్.వి.రమణమ్మ, హెల్త్ అసిస్టెంట్ మాధవ నాయుడు, ఎల్‌వి రమణ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మలేరియా మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ దోమ పుట్టుకను నివారించాలన్నారు. దోమ కాటు ద్వారా మలేరియా, డెంగీ, చికెన్ గన్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి ప్రమాదకరమైన వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య, సూపర్‌వైజర్ జగదీష్, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, ఆరోగ్య కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మలేరియాపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

ప్రయివేట్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రొద్దుటూరు : ప్రయివేట్ టీచర్ల, లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘ రాష్ట్ర కన్వీనర్ గడ్డం రాజు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 5లక్షల మంది ప్రయివేట్ టీచర్లు, లెక్చరర్లు ఎలాంటి హక్కులు లేకుండా బానిసల్లా బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రయివేట్ టీచర్ల, లెక్చరర్ల జీవితాలను మారుస్తామని చెప్పి మాట తప్పిందనడానికి తాము సాక్షమన్నారు. నేటి ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వ సారధ్యంలో తమ సంక్షేమానికి యత్నించాలని కోరారు. కొత్తగా ఏర్పాటయ్యే కూటమి ప్రభుత్వానికి సంఘం తరపున శుభాకాంక్షలు తెలిపారు.



సరుకులు పంపిణీ చేస్తున్న సోమశేఖర్‌రెడ్డి

విభిన్నప్రతిభావంతులకు సేవ చేయడం సంతోషకరం

- వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ సోమశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

విభిన్నప్రతిభావంతులకు చేసే సేవ.. విశ్వ మానవ సేవ అని వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణలోని పుల్లారెడ్డి ఆసుపత్రి సమీపంలో ఉన్న విభిన్నప్రతిభావంతుల కమ్యూనిటీ భవనంలో మంగళవారం హెలెన్ కెల్లర్ స్మారకోత్సవాల్లో భాగంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సంఘమిత్ర సేవా సంస్థ అధ్యక్షులు సిరాజుద్దీన్, సోమశేఖర్‌రెడ్డి, పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజుల్లా పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా ఐఎఎస్ అధికారి సజ్జనార్ తల్లిదండ్రులైన గిరిజ, చెన్నప్ప జ్ఞాపకార్ధం వితరణ చేసిన రూ.25 వేల విలువ చేసే నిత్యవసర సరుకులను 30 మంది నిరుపేద విభిన్నప్రతిభావంతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక రోటరీపురానికి చెందిన వల్లెపు రోజా అనే అనాథ విద్యార్థికి బిఇడి విద్య నిమిత్తం రూ.40వేలు ఆర్థిక సహాయం అందిస్తానని సోమశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విభిన్నప్రతిభావంతుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, గంగాధర్‌రెడ్డి, బషీర్, జగదీష్, రాజు, డేవిడ్ పాల్గొన్నారు.



డిఎస్‌పి వినోద్‌కుమార్‌తో వేంపల్లె జర్నలిస్టులు


జర్నలిస్టులపై పెట్టిన ఇసుక అక్రమ కేసు కొట్టివేత

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె జర్నలిస్టులపై అక్రమంగా పెట్టిన ఇసుక కేసును పులివెందుల డిఎస్పీ వినోద్‌కుమార్ కొట్టి వేశారు. వేంపల్లి పాపాగ్ని నది నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్లను అడ్డుకున్నారనే అభియోగంపై 2023 సెప్టెంబర్‌లో రాజకీయ నాయకుల ఒత్తిడితో వేంపల్లెలోని 9 మంది జర్నలిస్టులపై జెపి కంపెనీ ప్రతినిధుల ఫిర్యాదు మేరకు అక్రమ కేసు నమోదు చేశారన్నారు. ఈ నేపథ్యంలో పులివెందుల డిఎస్పీ వినోద్‌కుమార్, సిఐ చాంద్ బాషా విచారించి నిజాలు తెలియడంతో జర్నలిస్టులపై పెట్టిన కేసు తప్పు అని తేలిందన్నారు. ఆ మేరకు మంగళవారం పులివెందుల డిఎస్పీ జర్నలిస్టులపై ఉన్న ఇసుక కేసును కొట్టి వేసినట్లు సిఐ చాంద్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా పులివెందుల డిఎస్పీ వినోద్‌కుమార్‌కు, సిఐ చాంద్ బాషాకు జర్నలిస్టులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకాశం బ్యారేజీలో దూకి ప్రొద్దుటూరు వాసి ఆత్మహత్య

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు



సుబ్బారావు (ఫైల్‌ఫొటో)

ప్రొద్దుటూరుకు చెందిన పత్తి వ్యాపారి నారాయణ సుబ్బారావు (45) విజయవాడలోని ప్రకాశం బ్యారేజీలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం విషయం తెలియడంతో స్థానికంగా ఆందోళన నెలకొంది. వైయంఆర్ కాలనీ శాస్త్రినగర్‌లో కాపురమున్న సుబ్బారావు ఇటీవల ఎన్నికల్లో ఒక నాయకుడికి రూ.12కోట్లు వరకు అప్పు ఇప్పించాడని సమాచారం. అంతేగాక భారీగా వైసిపి గెలుపుపై పందేలు పెట్టినట్లు తెలుస్తోంది. మున్సిపాల్టీలో సబ్–కాంట్రాక్ట్‌గా పనిచేసినట్లు చెబుతున్నారు. సూసైడ్ నోట్‌లో కొంత మంది ప్రముఖుల పేర్లు రాసినట్లు చెబుతున్నారు. ఎన్నికల పందేల్లో డబ్బులు పోగొట్టుకుని ఇంకా ఎంత మంది బలి అవుతారో అనే ఆందోళన సర్వత్రా నెలకొంది.

రైతులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అరటి, మామిడి, వరి పంటలను వేసిన రైతులను నూతన ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం నాయకులు కోరారు. రాజంపేట మండలంలో మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి.హెచ్.చంద్రశేఖర్, చిట్వేల్ రవికుమార్, పందికాళ్ల మణి కొన్ని గ్రామాల్లో పర్యటించారు. చెర్లోపల్లి, చెంచురాజుగా రిపల్లి, హస్తవరం తాళ్లపాక గ్రామాలతో పాటు రాజంపేట మార్కెట్ యార్డ్‌లో పర్యటించి రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ప్రస్తుత పరిస్థితులలో రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా అప్పుల్లో మునిగిపోవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎకరా అరటికి రూ.1.50 లక్షల పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని, ఎరువులు, దుక్కి, కూలీలు, తదితర వాటికి పెట్టుబడి తీవ్ర స్థాయిలో ఉండన్నారు. ఆకేపాడు ప్రాంతంలో 500 ఎక రాల్లో అరటి సాగు చేస్తున్నారని, ప్రకృతి వైపరీత్యాల వల్ల గాలు లకు అరటి పంట తీవ్రంగా నష్టపోయిందన్నారు. అన్నమయ్య డ్యాం తెగిపోవడం వలన బోరులో భూగర్భజలం అడుగంటి పుష్కలంగా నీరు అందడం లేదన్నారు. మామిడి రైతులకు ఈసారి కాపు సరిగా రాలేదని, ఎరువులు, దున్నకాలకు, కూలీ లకు, పెట్టిన పెట్టుబడి ఖర్చు కూడా రాలేదన్నారు. వచ్చిన పంట తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెనీషా కిలో రూ.30 రైతులకు చెల్లిస్తారని, వ్యాపారస్తులు రూ.50 అమ్ముకుంటారని, కొందరు చిన్న వ్యాపారస్తులు పంట కాపు పైన రెండు మూడు సంవత్సరాలకు కొనుగోలు చేస్తారన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వల్ల వీరు కూడా కూడా నష్టపోవాల్సి వస్తుందన్నారు. తాళ్లపాక ప్రాంతంలో వరి పంట అధికంగా వేస్తారని, విత్తనం ఎల్-2 25 కిలోలు రూ.రెండు వేలకు కొనుగోలు చేస్తారని, ఎకరాకు 70 బస్తాలు దిగుబడి వస్తుందని, బస్తా రూ.1600కు కొనుగోలు చేస్తారని తెలిపారు. నాలుగు నెలలకు దిగుబడి వస్తుందని, దుక్కులు, కూలీలు, ఎరువులు, ఖర్చులు పోనూ ప్రకృతి వైపరీత్యాలు లేకుంటే ఆఖరికి గడ్డి మిగులుతుందన్నారు. గత ప్రభుత్వంలో రైతులు నిర్లక్ష్యానికి గురయ్యారని, నూతన ప్రభుత్వం రైతుల్ని ఆదుకోవాలని, గాలులకు నష్టపోయిన అరటి, మామిడి, వరి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



పంట పొలాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు



ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ యువరాజ్

ఇంటర్న్‌షిప్‌కు 'మిట్స్' విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లి : మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్)లో మూడవ సంవత్సరం చదువుతున్న 10 మంది విద్యార్థులు మిజోరం యూనివర్సిటీ (సెంట్రల్ యూనివర్సిటీ)లో 30 రోజుల ఇంటర్న్‌షిప్ ఎంపికైనట్లు కలశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. యోగేంద్ర రంగా, బి.సుమంత్ కుమార్‌రెడ్డి, ఎన్.పూజిత, మాధవరావు పుచ్చకట్ల, ఎం.భవిత, ఎం.ఇంద్ర కుమార్, జి.బిందుశ్రీ, పి.యాసిన్ ఖాన్బి, పి.రుబీనా, కె.రెడ్డి ప్రసాద్ ఈ ఇంటర్న్ షిప్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఇంటర్న్‌షిప్ సమయంలో విద్యార్థులు డేటా సైన్స్ డొమైన్‌లో రియల్ టైమ్ ప్రాజెక్ట్‌లో పనిచేస్తారన్నారు. విద్యార్థులు నెల రోజుల పాటు ఈ ఇంటర్న్‌షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, విభాగాధిపతి డాక్టర్ కుసుమ, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

అరాచక పాలనకు స్వస్తి పలికిన ప్రజలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : రాష్ట్రంలో ఐదేళ్లపాటు కక్ష్య సాధింపు పాలన సాగించిన అరాచక ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, ప్రజాపాలన అందించే ఎన్‌డిఎ కూటమికి అధికారం కట్టబెట్టారని మున్సిపల్ మాజీ చైర్మన్ ముజీబ్ హుస్సేన్ పేర్కొన్నారు. మంగ ళవారం ఆయన తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కుతూ కక్షసాధింపులకు పాల్పడుతూ అణగదొక్కే ప్రయత్నం చేసిందన్నారు. గెలుపొందిన వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

ఎంబిఎ ఫలితాల్లో 'శ్రీసాయి' విద్యార్థుల హవా

ప్రజాశక్తి - రాయచోటి : ఎంబిఎ ఫలితాల్లో పట్టణం లోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక ఉత్తీర్ణత సాధించారని విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ షేక్ మాసుక్ 89.25 శాతంతో మొదటి ర్యాంకు ఎస్. నజీఫ 87.5 శాతం రెండవ ర్యాంకు, కప్తాల్ గౌసియా 87 శాతంతో మూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలియజేశారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను, ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, ఎంబిఎ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ అభినందించారు.

ఇందిరాగాంధీ విగ్రహానికి కొత్త శోభ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని బెంగళూరు బస్టాండ్ కూడలిలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహానికి కొత్త శోభ వచ్చింది. మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నేత రెడ్డి సాహెబ్ విగ్రహానికి పెయింటింగ్స్ వేయించి కొత్త హంగులతో తీర్చి దిద్దారు. మంగళవారం ఇందిరమ్మ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ బిజెపికి కళ్లెం వేసి భారతదేశాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడారని కొనియాడారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు ప్రతిక్షణం పోరాడుతూ ప్రజలతోనే ఉంటామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబునాయుడుకి, పవన్ కళ్యాణ్, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఎస్ కె బాషా, మీనాకుమారి, మహబూబ్ పీర్, ఈశ్వరమ్మ, అల్లా బక్షు, ఖాసీం వల్లి అర్షద్ పాల్గొన్నారు.